TJ99 NEWS అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in

PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నవప్రతికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 73 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 22 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

# ప్రతి నెలా తనిఖీ చేస్తా

- నెలలో ఒకరోజు సైట్‌లోనే బస చేస్తా
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించిన సీఎం
- పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని స్పష్టీకరణ



హైదరాబాద్

హకీంపేటలోని ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సొంత నియోజకవర్గం కొడంగల్ చేరుకున్న ముఖ్యమంత్రి, దుద్యాల మండలం హకీంపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. 248 ఎకరాల్లో చేపడుతున్న మెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాల - మిగతా3లో



## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం

- యథావిధిగా సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు: భారత్
- పాక్ ఉగ్రవాదానికి స్వస్తి పలకాల్సిందే
- అప్పటి వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేస్తాం
- మరోసారి స్పష్టం చేసిన భారత్



## రాజకీయ నాటకాలు వద్దు

- కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య
- బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి



- ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన
- విద్యార్థుల గొంతును అణచివేయడాన్ని సమర్థించను
- శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని వ్యాఖ్య
- సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని హితవు
- ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉంటుందని వెల్లడి
- నిరసనలు హద్దులు దాటొద్దు


## బ్రిటన్‌లో నూతన శకం

- తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్
- నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు
- కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు



# ఢిల్లీలో ఉద్రిక్తత

- ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..
- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్



## మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

- విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా
- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్

## విద్యార్థుల వెంటే ప్రభుత్వం

- నీట్ పేపర్ లీక్ దోషులపై కఠిన చర్యలు
- ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం
- మంగళ్ మిలన్' పేరుతో ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ భేటీ
- నీట్ పేపర్ లీక్ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ప్రధాని సూచన






## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం ఆధార్ తప్పనిసరి కాదు

- ఓటర్ల జాబితా సవరణ: ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇతర గుర్తింపు పత్రాలతో నమోదు చేసుకునేందుకు అవకాశం

# వచ్చే నెల నుంచి మళ్లీ ఉపాధి పనులు

- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం!
- ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు
- రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయం
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు జలసిరి కార్యక్రమం ఏర్పాటు



హైదరాబాద్

ఉపాధి హామీ పథకం జీ రాంజీలో భాగంగా వర్షాకాలంలో రెండు నెలలు పాటు పనులకు విరామం ఇచ్చారు. ఎందుకంటే వ్యవసాయ సీజన్‌లో కూలీలు అందుబాటులో ఉండేందుకు దీనిని నిలిపి వేయాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. అయితే ఈసారి ఎల్?నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనుంది. నిజానికి రాష్ట్రంలో వర్షాకాలం సీజన్ ఎప్పటిలాగే ఉంటే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జీరాంజీ పథకాన్ని నిలిపి వేయాల్సి ఉండేది. కానీ ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం సాగు విస్తీర్ణంలో 45 శాతమే రైతులు పంటలు వేయగలిగారు. అయితే వచ్చే అక్టోబర్ వరకు ఎల్?నినో పరిస్థితుల వల్ల వర్షాలు తగ్గుముఖం పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వానాకాలంలో వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆ ప్రభావం యాసంగి మీద ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీరాంజీకి రెండు నెలల విరామం అమలు చేయటం కష్టమని అధికారులు గుర్తించారు. దీంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి - మిగతా3లో

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవో వెంటనే రద్దు చేయాలి





**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,**

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 21**

కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన జీవో నంబర్ 641ను వెంటనే ఉపసంహరించుకుని, డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని పూర్తిగా రద్దు చేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిద్ధాపూర్ గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, కొత్తూరు మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, తదితరులతో కలిసి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లిన ఆయన, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించారు. అయితే జిల్లా సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొనడంతో, బుధవారం మరోసారి కలవాలని అధికారులు సూచించారు.

**ఈ సందర్భంగా చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ,**

సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని, ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో 641ను రద్దు చేయాలని కోరారు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాల విషయంలో తమకు ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని, ముఖ్యమంత్రి ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగర పరిసరాల్లో కాలుష్యకర పరిశ్రమలు, ఇతర ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేపట్టిన విషయం అందరికీ తెలిసిందేనని పేర్కొన్న ఆయన, ఆ నిర్ణయాలను కాంగ్రెస్ పార్టీపై మోపడం సరికాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా జీవో 641 రద్దు కోసం ప్రభుత్వ స్థాయిలో నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించి, సిద్ధాపూర్ ప్రజల ఆందోళనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ బాసు నాయక్, వై యం తండా సర్పంచ్ గోవింద నాయక్, ఎస్ బి పల్లి గ్రామ సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి, ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ ఆంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ గుప్తా, ఇన్ముల్ నర్వ ఉపసర్పంచ్ సిరాజ్, ఎండి కాజా, మాజీ ఉపసర్పంచ్ బాల్రాజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు--తిమ్మాపూర్ హైవేపై అక్రమ స్టీల్ దందా..?

## డ్రైవర్లు--ఏజెంట్ల కుమ్మక్కుపై తీవ్ర ఆరోపణలు

**తెలుగు జ్యోతి న్యూస్**
**షాద్ నగర్ ప్రతినిధి జులై 21**

జాతీయ రహదారి--44పై కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ సమీపంలో రాత్రి వేళల్లో అక్రమ స్టీల్ వ్యాపారం జోరుగా సాగుతోందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి. భారీ నిర్మాణ సంస్థలకు చేరాల్సిన విలువైన స్టీల్‌ను కొంతమంది లారీ డ్రైవర్లు మార్గమధ్యంలో దారి మళ్లించి, తక్కువ ధరలకు ఏజెంట్లకు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం వల్ల స్టీల్ యజమానులకు లక్షల రూపాయల నష్టం వాటిల్లడంతో పాటు ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావాల్సిన ఆదాయానికి కూడా భారీ గండి పడుతోందని అంటున్నారు.



**గమ్యస్థానానికి చేరకముందే మాయమవుతున్న స్టీల్**

బెంగళూరు, బళ్లారి, రాయచూర్ తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌లోని భారీ నిర్మాణ ప్రాజెక్టులకు ప్రతిరోజూ వందలాది కంటైనర్లలో స్టీల్ రవాణా జరుగుతోంది. అయితే ఈ లోడ్లలోని కొంత స్టీల్‌ను కొందరు డ్రైవర్లు ముందస్తు ఒప్పందాలతో మార్గమధ్యంలోనే దించేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిమ్మాపూర్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతాలు, వెంచర్లు, గోదాముల వద్దకు కంటైనర్లను మళ్లించి, అక్కడే స్టీల్‌ను తక్కువ ధరకే విక్రయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**బరువు సమానంగా చూపేందుకు ఇసుక బస్తాలు..**

రాళ్లలోడులోని కొన్ని టన్నుల స్టీల్‌ను దించిన తర్వాత, బరువు తేడా బయటపడకుండా ఉండేందుకు ఇసుక బస్తాలు, రాళ్లు లేదా ఇతర వస్తువులను కంటైనర్‌లో నింపుతున్నట్లు సమాచారం. దీంతో గమ్యస్థానానికి చేరిన తర్వాత మాత్రమే అసలు విషయం బయటపడుతుండగా, అప్పటికే నష్టం జరిగిపోతోందని వ్యాపార వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**బిల్లులు లేకుండా విక్రయాలు.. ప్రభుత్వానికి పన్నుల నష్టం**

అక్రమంగా విక్రయిస్తున్న స్టీల్‌కు ఎలాంటి బిల్లులు లేకుండా లావాదేవీలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్టీతో పాటు ఇతర పన్నులు కూడా ఎగవేతకు గురవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. నకిలీ బిల్లులు, నగదు లావాదేవీలతో ఈ వ్యాపారం సాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

**హెచ్.పి పెట్రోల్ బంక్ వెనుక అర్ధరాత్రి వేళల్లో కార్యకలాపాలు**

తిమ్మాపూర్ హెచ్.పి పెట్రోల్ బంక్ వెనుక ప్రాంతంలో అర్ధరాత్రి వేళల్లో భారీ కంటైనర్లు తరచూ నిలిపివేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అక్కడికి ముందుగానే చేరుకున్న ఏజెంట్లు డ్రైవర్లతో కలిసి స్టీల్‌ను దించుకుని ఇతర వాహనాల్లో తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం చాలా కాలంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించలేదని ప్రజలు అంటున్నారు.

**ట్రాఫిక్‌కు అంతరాయం.. ప్రమాదాలకు కారణమవుతున్న కంటైనర్లు**



జాతీయ రహదారిపై భారీ కంటైనర్లను అకస్మాత్తుగా నిలిపివేయడం వల్ల రాత్రి వేళల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేగంగా ప్రయాణించే బస్సులు, కార్లు, లారీలు హఠాత్తుగా ఆగిన కంటైనర్లను తప్పించుకునే క్రమంలో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. హైవే నుంచి వెంచర్లలోకి వాహనాలను మళ్లించి, మళ్లీ ప్రధాన రహదారిపైకి తీసుకురావడం మరింత ప్రమాదకరంగా మారిందని పేర్కొంటున్నారు.

**వలస కార్మికులతో బెదిరింపులు, దాడుల ఆరోపణలు**

ఈ అక్రమ వ్యవహారాన్ని ప్రశ్నించే వారిపై వలస కార్మికులతో బెదిరింపులు, దాడులు చేయిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని సమాచారం. ఈ ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల మౌనంపై అనుమానాలు**

జాతీయ రహదారిపై హైవే పెట్రోలింగ్, స్థానిక పోలీసుల నిఘా నిరంతరం ఉన్నప్పటికీ ఇంత పెద్ద ఎత్తున ఈ వ్యవహారం కొనసాగుతోందన్న ఆరోపణలు అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. కంటైనర్లు గంటల తరబడి నిలిపి స్టీల్ దింపుతున్నా చర్యలు లేకపోవడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించి నిజానిజాలను వెలికితీయాలని డిమాండ్ చేస్తున్నారు.




**సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి**

స్టీల్ రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, రాత్రిపూట హైవేపై గస్తీని మరింత పెంచాలని, అనుమానాస్పదంగా నిలిపే కంటైనర్లను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. బిల్లులు లేని స్టీల్ విక్రయాలు, పన్నుల ఎగవేత, అక్రమ నిల్వలు, దాడుల ఆరోపణలపై పోలీసులు, వాణిజ్య పన్నుల శాఖ, రవాణా శాఖ, జాతీయ రహదారి అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**గమనిక:** పై కథనంలో పేర్కొన్న అంశాలు స్థానికుల ఆరోపణలు, వాదనల ఆధారంగా రూపొందించబడ్డాయి. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ నిర్వహించడం ద్వారా వాస్తవాలు నిర్ధారించాల్సి ఉంది.

## నెక్కొండ ఎస్ఐ మహేందర్ ను సస్పెండ్ చేస్తూ సిపి శ్వేతా రెడ్డి ఉత్తర్వులు జారీ




**వరంగల్ , నెక్కొండ :తెలుగు జ్యోతి ప్రతినిధి :**

ఎస్సై మహేందర్ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై శాఖ పరంగా విచారణ చేపట్టగా ఆరోపణలు ప్రాథమికంగా నిజమని తేలడంతో సివిల్ వివాదంలో అనాధికారికంగా జోక్యం చేసుకున్నారని ఫిర్యాదులు రావడంతో. శాఖ పరమైన విచారణ చేపట్టిన అనంతరం. వరంగల్ జిల్లా నెక్కొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మహేందర్ ను సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఉత్తర్వులు జారీ చేశారు. సమస్య పరిష్కారం పట్ల ఎస్ఐ ని మందలించడానికి వెళ్లిన వ్యక్తులపై రౌడీషీటర్ ఓపెన్ చేస్తా అని బెదిరించే వాడని ఆరోపణలు ఉన్నాయి . నెక్కొండ మండలంలో వెంకటాపురం గ్రామానికి చెందిన ఓ రైతు ఎస్ఐ మహేందర్ వీధి నిర్వహణలో సంబంధించి ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవ విషయంలో పక్షపాతం చూపించినట్లు డీజీపీకి ఫిర్యాదు చేయడంతో. ఆరోపణలు బలంగా ఉన్నట్లు తేలడంతో సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. వరంగల్ జిల్లా పోలీసులల్లో కమిషనర్ తీరును చూసి అవినీతిపరంగా ఉండకూడదని క్రమశిక్షణగా పోలీస్ లు ప్రజల పట్ల వ్యవహరించాలి అనే విధంగా ఈ నిర్ణయం ఉందని ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నార

## నీట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ ధర్నాకు సంఘీభావం ప్రకటించిన మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**షాద్‌నగర్ ప్రతినిధి జులై 21**

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ పేపర్ లీక్ వ్యవహారం, విద్యార్థులపై జరిగిన పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా న్యూఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ చేపట్టిన ధర్నాకు ఎక్స్ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటన దేశ యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందన్నారు. లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై పూర్తి బాధ్యత వహించి, నిజాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.తమ హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల గొంతును అణచివేయడం కాకుండా వారి ఆవేదనను వినడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పోరాటం విద్యార్థుల హక్కులు, పరీక్షల పారదర్శకత, జవాబుదారీతనం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన నిలుస్తుందని, రాహుల్ గాంధీ చేపట్టిన ఈ ఉద్యమానికి పార్టీ శ్రేణులు,ప్రజాస్వామ్యవాదులు, దేశ ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## నైరుతి రిటర్న్స్...

**హైదరాబాద్ :** ఎల్‌నీనో ప్రభావంతో కొన్ని వారాలుగా అడపాదడపా వర్షాలు తప్పా.. వరణుడి కరుణ లేదు. ఉక్కపోతతో కూడిన వాతావరణం.. రైతులలో పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో వాతావరణ శాఖ వర్షాలపై కీలక అప్డేట్ ఇచ్చింది. దేశంలో పలుచోట్ల నైరుతి రుతుపవనాలు యాక్టివ్ అయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది.. రాబోయే రోజుల్లో భారతదేశ నైరుతి రుతుపవనాలు తిరిగి బలం పుంజుకునేందుకు అవకాశం ఉండటంతో.. రాబోయే రోజుల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ.. అంచనా వేసింది. ప్రస్తుతం.. విస్తారంగా వర్షాలు కురవడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని.. ఆదివారం నుంచి వర్షపాతం క్రమంగా పెరిగి, వచ్చే వారం దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డి) పేర్కొంది. విడతల వారీగా కురిసే వర్షాలు నేలలో తేమను మెరుగుపరచి, పంట పెరుగుదలకు తోడ్పడి, మైదాన ప్రాంతాలంతటా నిరంతరంగా ఉన్న వేడి నుండి ఉపశమనం కలిగిస్తాయని అంచనా వేసింది.జూలై నెలలో చాలా వరకు రుతుపవనాలు బలహీనపడటానికి బంగాళాఖాతంలో బలమైన వాతావరణ వ్యవస్థలు లేకపోవడమే కారణమని చెప్పవచ్చు. తక్కువ అల్పపీడన వ్యవస్థలు ఏర్పడటంతో, తేమ రవాణా బలహీనపడి, మధ్య ? ద్వీపకల్ప భారతదేశం అంతటా సుదీర్ఘ పొడి వాతావరణం నెలకొంది. అనేక నగరాల్లో తేమ అధికంగా ఉన్నప్పటికీ, మేఘాలు ఏర్పడటం పరిమితంగా ఉండటంతో, చెప్పుకోదగ్గ వర్షపాతం లేక ప్రజలు అసౌకర్యమైన వేడిని తట్టుకోవలసి వచ్చింది. ఈ కాలంలో, వర్షపాతం ప్రధానంగా హిమాలయ ప్రాంతంలోని కొన్ని భాగాలకే పరిమితమైంది. అయితే పెద్ద వ్యవసాయ ప్రాంతాలలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందుబాటులో ఉన్న వర్షపాత సమాచారం ప్రకారం, ఈ నెలలో ఇప్పటివరకు భారతదేశంలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందువల్ల, కాలానుగుణ లోటును పూడ్చడానికి రాబోయే వర్షపాత కాలం అత్యంత కీలకం.ఆదివారం నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తృతంగా కురిసి, వారం పొడవునా మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. ఈశాన్య భారతదేశంలోని రాష్ట్రాలలో మొదట వర్షపాతం పెరిగే అవకాశం ఉంది.. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లలో వర్షపాతం పెరుగుతుంది.

# వరంగల్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన సాహ్యూ






బిఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చరిత్రలో రికార్డు నమోదు

హైదరాబాద్ జులై 21 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

వరంగల్‌కు చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థి సాహ్యూ అసాధారణ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించి ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల చరిత్రలోనే కొత్త రికార్డు నెలకొల్పాడు. ఈ విజయంతో వరంగల్ జిల్లాకు, విద్యాసంస్థకు ప్రత్యేక గుర్తింపు లభించింది. విద్యార్థి విజయంపై ఎన్ఎస్ఆర్ విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సాహ్యూ క్రమశిక్షణ, నిరంతర శ్రమ, అధ్యాపకుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యాసంస్థ నిర్వాహకులు ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత మంది విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. సాహ్యూ సాధించిన ఈ ఘనతతో వరంగల్ విద్యారంగం మరోసారి జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటిందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ విజయం జిల్లాలోని విద్యార్థులకుస్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. తండ్రి డా.రమాకాంత్, తల్లి డా.శ్రీదేవి ర్యాంకర్. వీరయ్యసాహ్యూకుఅభినందనలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు నీట్ ర్యాంకర్ ను అభినందించిన ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదరెడ్డి, సంస్థ డైరెక్టర్ సంతోష్ రెడ్డి..



# సిద్ధాపూర్ డంపింగ్ యార్డును రద్దు చేయాలి

కలెక్టర్‌కు కాంగ్రెస్ నేతలు, జేఏసీ వినతి

తెలుగు జ్యోతి న్యూస్ 21 షాద్‌నగర్ ప్రతినిధి జులై 21

సిద్ధాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డు ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, జేఏసీ ప్రతినిధులు మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. డంపింగ్ యార్డు ఏర్పాటుతో సిద్ధాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటాయని, భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రతిపాదిత డంపింగ్ యార్డు నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ బిజీ షెడ్యూల్ కారణంగా ఈ అంశంపై సమగ్రంగా చర్చించేందుకు బుధవారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఆ సమావేశంలో డంపింగ్ యార్డుకు సంబంధించిన అన్ని అంశాలను సవివరంగా చర్చించనున్నట్లు తెలిపారు.



ఈ సందర్భంగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న జేఏసీకి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. జేఏసీ నాయకులు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, జండాగూడెం సుదర్శన్ గౌడ్, ఆగిర్ రవికుమార్ గుప్తా, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, జేఏసీ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరుస ద్విచక్ర వాహనాల చోరీల కేసులు ఛేదించిన చందానగర్ పోలీసులు

ఇద్దరు బాల నేరస్థుల పట్టివేత -- 7 ద్విచక్ర వాహనాల స్వాధీనం

తెలుగుజ్యోతి, చందానగర్ జులై 21:

చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన వరుస ద్విచక్ర వాహనాల చోరీల కేసులను పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు బాల నేరస్థులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి మొత్తం 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన జతీ.చీశీ.628/2026, సెక్షన్ 305(బి) బీఎన్ఎస్ కేసు దర్యాప్తులో భాగంగా, జూలై 21 తెల్లవారుజామున లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బాల నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వారు చందానగర్, ఐడీఏ బొల్లారం, జగద్గిరిగుట్ట, మియాపూర్, బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో జరిగిన మొత్తం 7 ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు. నిందితుల స్వచ్ఛంద ఒప్పుకోలు, వారు చూపిన ప్రదేశాల ఆధారంగా 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత కేసులను పోలీసులు



ఛేదించారు. అనంతరం బాల నేరస్థులను గౌరవనీయ జువెనైల్ జస్టిస్ బోర్డు, ఎల్‌బీనగర్ ఎదుట హాజరుపరచి అబ్జర్వేషన్ హోమ్‌కు రిమాండ్ కోరుతూ నివేదిక సమర్పించారు. ఈ కేసు దర్యాప్తును చందానగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వి. జనయ్య ఆధ్వర్యంలో చేపట్టగా, కేసును ఛేదించి నిందితులను పట్టుకోవడంతో పాటు దొంగిలించిన వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు ప్రభాకర్, ఆది శ్రీనివాస్, గోపీకృష్ణ, రాజులను ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజలకు పోలీసుల సూచనలు: ద్విచక్ర వాహనాలను ఎల్లప్పుడూ సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయాలని, హ్యాండిల్ లాక్‌తో పాటు అదనపు భద్రతా లాక్‌లు వినియోగించాలని పోలీసులు సూచించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## సర్ హెల్ప్ డెస్కును పరిశీలించిన కాంగ్రెస్ అధ్యక్షుడు కొటపాటి మురళి



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 21

నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ 273 డివిజన్లో రాజీవ్ గాంధీ నగర్ రేషన్ షాప్ లో బి ఎల్ ఓ టి ఎస్ 87. పి ఎస్ 89. ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ను పరిశీలించిన నిజాంపేట్ 273 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటపాటి మురళి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ కార్యక్రమం ఇంకా పది రోజులు మాత్రమే ఉంటుందని ప్రజలందరూ తొందరపడి తమ ఓటు హక్కును రక్షించుకోవడానికి తక్కువ సమయం ఉన్నందున ప్రతి ఒక్కరూ సర్ లో ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. మీకు ఏదైనా సమస్యలు ఉంటే మీకు సమీపాన సర్ హెల్ప్ డెస్కును ఏర్పాటు చేశామని అక్కడ వెళ్లి బిఎల్ఓ ,బిఎల్ఏలను కలిసి మీ సమస్యకు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జర్నల్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ శ్రీనివాస్ గౌడ్, భూమి రాజ్, ఫరీద్ భాషా, పోచయ్య,కటిక రాజ్ పాల్గొన్నారు

## బల్కంపేట ఎల్లమ్మ తల్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దోనేపూడి రమాదేవి

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 21



బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు మంజుల, పద్మశ్రీ, గాయత్రి, ఉష, ఈశ్వరి తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని, బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ప్రార్థించారు.

## అవధూత దత్త పీఠంలో ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణలో పాల్గొన్న దోనేపూడి రమాదేవి



తెలుగుజ్యోతి మియాపూర్, జూలై 21

బీహెచ్ఈఎల్‌లోని శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అవధూత దత్త పీఠం పరిధిలోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దోనేపూడి రమాదేవి భక్తబృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారాహి అమ్మవారికి, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా దోనేపూడి రమాదేవి మాట్లాడుతూ, భక్తుల కోరికలు తీర్చే శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి సేవలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తూ అన్నప్రసాదం అందించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ఆమె ప్రత్యేకంగా అభినందిస్తూ, వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆగస్టు 30లోగా అన్ని గురుకుల విద్యాసంస్థల తనిఖీలు పూర్తి చేయాలి

ప్రతి ఆర్సీవో వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, కళల్లోనూ ప్రతిభను పెంపొందించాలి

సంక్షేమ గురుకుల విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నందిశా నిర్దేశం

**హైదరాబాద్** : మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (ఓఏఖుఃఅచిఖీఇమో) పరిధిలోని అన్ని గురుకుల విద్యాసంస్థలను ఈ ఏడాది ఆగస్టు 30లోగా పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం . బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

# కార్తీక్ ఎన్‌క్లేవ్ వరకు ఆర్టీసీ బస్సులు పొడిగించాలి:కోల రవీందర్ ముదిరాజ్

**డిపో మేనేజర్‌ను కలిసిన సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్..**
**సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని హామీ..**

**తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల: జూలై 21**

కార్తీక్ ఎన్‌క్లేవ్ కాలనీ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పొడిగించాలని కోరుతూ సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోన రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాలనీ ప్రతినిధులు ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరారం ఎక్స్ రోడ్ నుంచి తిరుమల కాలనీ మీదుగా శ్రీకృష్ణ నగర్ వరకు ప్రస్తుతం ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని, అక్కడి నుంచి కేవలం 800 మీటర్ల దూరంలో ఉన్న కార్తీక్ ఎన్‌క్లేవ్ కాలనీ వరకు బస్సు సర్వీసులను పొడిగిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.కార్తీక్ ఎన్‌క్లేవ్‌లో సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్నాయని, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు ప్రతిరోజూ రవాణా సౌకర్యం కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సులు కాలనీ వరకు రాకపోవడంతో ప్రజలు నడిచి ప్రధాన రోడ్డుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని, దీనివల్ల వర్షాకాలం, రాత్రి వేళల్లో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.
కాలనీ వరకు వెళ్లే మార్గంలో 80 అడుగుల విశాలమైన రహదారి అందుబాటులో ఉందని, బస్సులు సులభంగా తిరిగేందుకు అవసరమైన స్థలం కూడా ఉన్నందున



ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఉండవని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా బస్సు సర్వీసులు పొడిగిస్తే కాలనీ ప్రజలతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు కూడా ప్రయోజనం పొందడంతో ఆర్టీసీ ఆక్యుపెన్సీ పెరిగి సంస్థకు ఆదాయం కూడా పెరుగుతుందని వివరించారు.వినతిని శ్రద్ధగా విన్న డిపో మేనేజర్ ఆంజనేయులు స్పందిస్తూ, సంబంధిత అధికారులతో కలిసి త్వరలోనే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం కార్తీక్ ఎన్‌క్లేవ్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులను పొడిగించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే బస్సు సర్వీసులు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.డిపో మేనేజర్‌ను కలిసిన వారిలో సామాజిక పర్యావరణ ప్రేమికుడు కొల రవీందర్ ముదిరాజ్, కాలనీ ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, రాజు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన "రైతులకు ఆర్థిక భరోసా "

**గ్రామ వ్యవసాయ సహాయకుడు**
**ఎన్. భగవత్ కుమార్**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**



ఆమదాలవలస మండలం చీమలవలస రైతు సేవా కేంద్రం రైతులకు ముఖ్య సమాచారం అందించిన గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎన్. భగవత్ కుమార్ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పి ఎం ఎఫ్ బి)వరి పంట బీమా నమోదు రైతులందరూప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లో హెచ్చుతగ్గులు, అధిక వర్షాలు, కరువు పరిస్థితులు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల వరి పంటకు నష్టం జరిగే అవకాశం ఉంటుందని. అనుకోని పరిస్థితుల్లో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పంటల బీమా ఉపయోగపడుతుంది.వరి పంటకు బీమా చేసుకోవడం వల్ల **ప్రయోజనాలు:-** వర్షాభావం వల్ల నష్టం అధిక వర్షాలు / వరదల వల్ల నష్టం,తుఫానులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం,దిగుబడి నష్టం వచ్చినప్పుడు నిబంధనల ప్రకారం పరిహారం పొందే అవకాశం వరి పంట బీమా ప్రీమియం వివరాలు :-ఎకరాకు రైతు చెల్లించాల్సిన ప్రీమియం: ?160/- మాత్రమే ఎక్కడ నమోదు చేసుకోవాలి?,అధీకృత సిఎస్సికేంద్రాల ద్వారా లేదా (పి ఎం ఎఫ్ బి) వై అధికారిక పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. (పి ఎం ఎఫ్ బి )యాప్ ద్వారా స్వయంగా చేసుకోవచ్చు.(పి ఎం ఎఫ్ బి)అవసరమైన పత్రాలు: ఆధార్ కార్డు, ఆధార్ లింక్ మొబైల్ నంబర్,బ్యాంక్ పాస్‌బుక్, భూమి వివరాలు (1-దీ / అడంగల్ ) , పంట సాగు ధృవీకరణ స్వయంగా రైతు సంతకం తో పోర్టల్ లో అప్లే చేయాలి.రైతు అందరూ కేవలం ?160 పెట్టుబడితో ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటకు రక్షణ పొందే అవకాశం ఉంటుంది. కావున ప్రతి వరి రైతు తప్పనిసరిగా పంట బీమా నమోదు చేసుకోవాలని కోరుతున్నాము.

# మహిళల భద్రత కోసం మరో ముందడుగు..



**"చంద్రన్న మహిళా సంరక్షణ కేంద్రం" ప్రతిపాదనకు "ఎమ్మెల్యే కూన రవికుమార్" సానుకూల స్పందన..**

**తెలుగు జ్యోతి న్యూస్ శ్రీకాకుళం:**

మహిళల భద్రత, గౌరవం మరియు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ కల్పించే లక్ష్యంతో ప్రతిపాదించిన "చంద్రన్న మహిళా సంరక్షణ కేంద్రం" ఏర్పాటుకు సంబంధించి వినతిపత్రాన్ని ఈరోజు శ్రీకాకుళంలోని టీడీపీ జిల్లా కార్యాలయం (80 ఫీట్ రోడ్)లో ఆమదాలవలస ఎమ్మెల్యే మరియు పియుసి చైర్మన్ కూన రవికుమార్ కి అందజేశారు.వినతిపత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రతిపాదనను అభినందిస్తూ, "మహిళల భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరం అని అన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం. అసెంబ్లీలో ప్రస్తావించి, సంబంధిత హోంశాఖ మంత్రికి కూడా అందజేస్తాం" అని హామీ ఇచ్చారు. అనంతరం వినతిపత్రంపై సంతకం చేసి, తదుపరి చర్యల కోసం తన పీఏకు ఫైల్‌ను అప్పగించారు.ఈ సందర్భంగా మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఈ కేంద్రం అమలులోకి వస్తే మహిళలకు మరింత భద్రత, గౌరవం, నమ్మకం లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.అదే సమయంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ చిత్తశుద్ధి కూడా కనిపించింది. కుటుంబ వివాదం, భూమి తగాదాతో వచ్చిన ఇరు వర్గాల మాటలను దాదాపు గంటపాటు ఓర్పుగా విని, పరస్పర అవగాహనతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించి సఖ్యతతో పంపించడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది.ఈ




సందర్భంగా కార్యక్రమానికి మద్దతు తెలిపి విలువైన సూచనలు చేసిన స్థానిక నాయకులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేకంగా అభినందనలు అందుకున్న నాయకులు:-టీడీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ ఉపాధ్యక్షులు మరియు నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు , బోనేల అప్పారావు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్,అన్నేపు భాస్కర్ ఎంపీటీసీ. అభినందించారు.మహిళల భద్రతకు సంబంధించిన ఈ ప్రతిపాదన త్వరలో ప్రభుత్వ ఆమోదం పొంది అమలులోకి రావాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో 'ది స్టార్ సెంటర్ ఫర్ బ్రెయిన్ హెల్త్'ను ప్రారంభించిన స్టార్ హాస్పిటల్స్



**తెలుగు జ్యోతి జులై 21 హైదరాబాద్:**

మెదడు సంబంధిత అత్యవసర మరియు ప్రత్యేక వైద్య సేవలను ఒకే వేదికపై అందించేందుకు స్టార్ హాస్పిటల్స్ తన బంజారాహిల్స్, నానక్‌రామ్‌గూడ కేంద్రాల్లో లి'ది స్టార్ సెంటర్ ఫర్ బ్రెయిన్ హెల్త్'లిను ప్రారంభించింది. ఈ 24/7 సమగ్ర కేంద్రంలో స్ట్రోక్, మెదడు గాయాలు, ఎపిలెప్సీ, పార్కిన్సన్ వ్యాధి, జ్ఞాపకశక్తి సమస్యలు, బ్రెయిన్ ట్యూమర్లకు అత్యాధునిక చికిత్స అందించనున్నారు. అత్యాధునిక బైప్లేన్ క్యాత్ ల్యాబ్, 3 టెస్లా ఎంఆర్ఐ, ఇన్‌ట్రా ఆపరేటివ్ న్యూరో మానిటరింగ్ వంటి సాంకేతిక సదుపాయాలతో పాటు న్యూరాలజిస్టులు, న్యూరోసర్జన్లు, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టుల నిపుణుల బృందం ఈ కేంద్రంలో సేవలందించనుంది. "ప్రతి సెకను అమూల్యం.. ప్రతి రోగి జీవితం విలువైనది" అనే లక్ష్యంతో సకాలంలో నిర్ధారణ, అత్యవసర చికిత్స, పునరావాస సేవలను అందించి మెదడు సంబంధిత వైద్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడమే లక్ష్యమని స్టార్ హాస్పిటల్స్ తెలిపింది




# కొంపల్లిలో ఎస్ ఐ ఆర్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించిన : నర్సారెడ్డి భూపతిరెడ్డి

**బీఎల్‌ఏలు -- బీఎల్‌ఓలు సమన్వయంతో పనిచేయాలి**
**: నర్సారెడ్డి భూపతి రెడ్డి**

**తెలుగు జ్యోతి న్యూస్ కొంపల్లి:జూలై 21**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ )-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్‌ఏలు ప్రభుత్వ బీఎల్‌ఓలతో సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి సూచించారు.మంగళవారం కొంపల్లి డివిజన్-288లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ సి హెల్ప్‌డెస్క్‌ను నర్సారెడ్డి భూపతి రెడ్డి సందర్శించి నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్‌డెస్క్ ద్వారా ఓటర్లకు అందిస్తున్న సేవలు, దరఖాస్తుల స్వీకరణ, మార్గదర్శకాల అమలుపై నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పారదర్శకంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేందుకు కాంగ్రెస్ పార్టీ నియమించిన బీఎల్‌ఏలు ప్రభుత్వ బీఎల్‌ఓలతో సమన్వయంగా వ్యవహరించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో అవసరమైన సహాయం అందించాలని సూచించారు.అలాగే పార్టీ నాయకులు ప్రతి బూత్ పరిధిలో ప్రజలను కలుస్తూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు బైరి ప్రశాంత్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందడి సుదర్శన్ రెడ్డి, లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు కావలి గోపాల్, ఎర్రోళ్ల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎత్తిరాజారావు, దానం పూర్ణచందర్ రావు, నిశాంత్ రెడ్డి, లోకేష్, రాము గౌడ్, కుంట శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కావలి నవీన్ ముదిరాజ్



పాల్గొన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఓలు జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, చింటూ, సందీప్ తదితరులు హాజరై ఎస్ ఐ ఆర్ కార్యక్రమం విజయవంతానికి తమ సహకారాన్ని అందించారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లాలో ఇటీవలి కాలంలో కోవిడ్ కారణంగా సంభవించిన రెండు మరణాలు ఎనిమిది యాక్టివ్ కేసులు ఆరోగ్య

బిరాయ్‌పుర్ ఎయిమ్స్ మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్, వైరాలజిస్ట్ డాక్టర్ సంజయ్ సింగ్ నేగి

హైదరాబాద్ జులై 21 తెలుగు జ్యోతి (ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లాలో ఇటీవలి కాలంలో కోవిడ్ కారణంగా సంభవించిన రెండు మరణాలు మరియు ఎనిమిది యాక్టివ్ కేసులు ఆరోగ్య అధికారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అసలు వైరస్ మళ్లీ ఏమైనా రూపాంతరం చెందిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మధుమేహం, కిడ్నీ వ్యాధి వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్న 60 ఏళ్ల వృద్ధుడు మొదట తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేరారు. ఆ తర్వాత ఆయన్ను పొరుగురాష్ట్రమైనతమిళనాడులోని వెల్లూరులో ఉన్న క్రిస్టియన్ మెడికల్ కాలేజీకి మార్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. మరణం తర్వాత నిర్వహించిన ఆర్టీ-పీసీఆర్ పరీక్షలో ఆయనకు కోవిడ్-19 పాజిటివ్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మరో మరణం విషయానికి వస్తే, తీవ్రమైన శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మరియు నిరంతర దగ్గుతో కడపలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరిన 46 ఏళ్ల వ్యక్తి మృతి చెందారు. ఆయన తీవ్రమైన రెండు ఊపిరితిత్తుల నొప్పితో మరియు నిమోనియాతో బాధపడుతూ కన్నుమూశారు. ఆయన ఛాతీ సీటీ స్కాన్ చేయించుకున్నప్పుడు కోవిడ్-19 వల్ల కలిగే తీవ్రమైన ఊపిరితిత్తుల నష్టం బయటపడింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ వెంటనే అప్రమత్తమై కాంటాక్ట్ ట్రేసింగ్ మరియు పరీక్షల ప్రక్రియను ప్రారంభించింది. కడపలో ఐదు కేసులు గుర్తించగా, మిగిలిన మూడు కేసులు వారి ద్వారా సోకినవేనని తేలింది. ఇప్పటికే నిఘా మరియు కాంటాక్ట్ ట్రేసింగ్ చర్యలు అమల్లో ఉన్నాయి. అదేవిధంగా, పొరుగున ఉన్న ఒడిశా రాష్ట్రంలో కోవిడ్ కారణంగా ఎటువంటి మరణాలు నమోదు కానప్పటికీ, సరిహద్దు ప్రాంతాలైన గంజాం, కొరాపుట్, మల్కన్‌గిరిలలో పరీక్షలు మరియు నిఘాను పెంచారు. తీవ్రమైన శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతున్న రోగులకు తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. మృతి చెందిన రోగిలో శ్వాసకోశ సమస్య చాలా వేగంగా అభివృద్ధి చెందడం వల్ల ఈ మరణం సంభవించింది. కాబట్టి ప్రస్తుత పెరుగుదలకు తీవ్రమైన ఒమిక్రాన్ సబ్-వేరియంట్ కారణం కావచ్చని భావిస్తున్నారు. అయినప్పటికీ, వైరస్ పరివర్తనం లేదా వ్యాధి తీవ్రత పెరగడం గురించి ఎటువంటి అంచనాకైనా పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ(చీ×ం) నుండి వచ్చే జినోమిక్ సీక్వెన్సింగ్ ఫలితాలు వచ్చే వరకు వేచి చూడాల్సిందే. జినోమిక్ డేటా అందుబాటులోకి వచ్చే వరకు ప్రస్తుత కేసులకు తీవ్రంగా రూపాంతరం చెందిన వేరియంట్ కారణమని ముగింపునకు రావడం తొందరపాటే అవుతుంది. ముఖ్యంగా, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా తిరుగుతున్న చాలా వరకు సార్స్-కోవ్-2(ూాూ=హా-జశీం-2) వేరియంట్లు అన్నీ ఒమిక్రాన్ వంశానికి చెందినవే. ఈ వేరియంట్లు డెల్టా వంటి మునుపటి రకాల కంటే వేగంగా వ్యాపించే స్వభావాన్ని కలిగి ఉంటాయి. అయినప్పటికీ, చాలా సందర్భాలలో ఇవి తక్కువ తీవ్రతతో కూడిన వ్యాధులను మరియు మరణాలను మాత్రమే కలిగిస్తాయి. ముఖ్యంగా వ్యాక్సిన్ తీసుకున్న వ్యక్తులలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. అయినప్పటికీ, వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు మరియు వ్యాక్సిన్ పూర్తి చేయని వారు ఇప్పటికీ తీవ్రమైన ముప్పును ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అందుకే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.



ప్రస్తుత తరుణంలో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం, వ్యాధి నిర్ధారణలో అప్రమత్తత పాటించడం మరియు ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యం. జ్వరం, చలి, దగ్గు, అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గొంతు నొప్పి, తలనొప్పి, కండరాల నొప్పి ముక్కు దిబ్బడ, రుచి లేదా వాసన కోల్పోవడం, మరియు వికారం, వాంతులు, విరేచనాలు వంటి జీర్ణకోశ సమస్యలతో సహా కోవిడ్-19 లేదా ఇతర శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్లకు సంబంధించిన లక్షణాలను ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదు. ముప్పు ఎక్కువగా ఉన్నవారికి ప్రారంభ దశలోనే వైద్య సలహా తీసుకోవడం మరియు సకాలంలో చికిత్స పొందడం చాలా అవసరం. ప్రాథమిక నివారణ చర్యలు ఎప్పుడూ ప్రభావవంతంగానే పనిచేస్తాయి. రద్దీగా ఉండే లేదా గాలి సరిగ్గాడని ప్రదేశాలలో మాస్కులు ధరించడం, దగ్గేటప్పుడు లేదా తుమ్మేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించడం, చేతుల పరిశుభ్రతను కాపాడుకోవడం మరియు లక్షణాలు ఉన్నప్పుడు బలహీనంగా ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండటం ద్వారా వైరస్ వ్యాప్తిని గణనీయంగా తగ్గించవచ్చు. శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు వృద్ధ కుటుంబ సభ్యులు, చిన్న పిల్లలు మరియు దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైరస్ సోకకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. సార్స్-కోవ్-2 వైరస్ సమాజంలో ఇంకా రూపాంతరం చెందుతూనే ఉందని, నిరంతరం తిరుగుతూనే ఉందని తాజా కేసులు మనకు గుర్తు చేస్తున్నాయి. అయితే, అప్రమత్తతను భయాందోళనగా భావించకూడదు. నిఘా వ్యవస్థ, సకాలంలో రోగ నిర్ధారణ, వైద్యపరమైన సన్నద్ధత, వ్యాక్సినేషన్ మరియు ప్రజల సహకారం అన్నీ కలిసి పనిచేస్తే కోవిడ్-19 అనేది సులభంగా ఎదుర్కొనే ఆరోగ్య సవాలే అవుతుంది. గత వేవ్‌ల సమయంలో నిరూపితమైనట్లుగానే, సమన్వయంతో కూడిన స్పందనే ఎప్పటికప్పుడు మారుతున్న ఈ వైరస్‌కు వ్యతిరేకంగా మనకు అత్యంత ప్రభావవంతమైన రక్షణ కవచం.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టులకు నిరసనగా సంగారెడ్డిలో ముంబై బిహైవేను దిగ్బంధించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.







తెలుగు జ్యోతి దినపత్రిక జులై 21 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా , సంగారెడ్డి టౌన్ న్యూస్, ఢిల్లీ లో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసనగా సంగారెడ్డిలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాహుల్ గాంధీబి ప్రియాంక గాంధీ అరెస్టును నిరసిస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ శ్రేణులు సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద హైదరాబాద్, ముంబై జాతీయ రహదారిని దిగ్బందించాయి.

**పోతుడపల్లి చౌరస్తా వద్ద భారీ ధర్నా..**

జగ్గారెడ్డి పిలుపుతో వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాకు భారీగా తరలివచ్చారు. జగ్గారెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు అంతా ఒకేసారి జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకోకు దిగారు. ప్రధాని నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. సుమారు గంటపాటు రాస్తారోకో కొనసాగడంతో హైదరాబాద్ బి ముంబాయి హైవే పై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

**పోలీసులు కార్యకర్తల మధ్య తోపులాట...**

జగ్గారెడ్డి ధర్నాకు దిగుతారని ముందస్తు సమాచారంతో పోలీసులు పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద భారీగా మోహరించారు రాస్తారోకోతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలగడంతో, పోలీసు లు జగ్గారెడ్డిని బలవంతంగా అదుపులోకి తీసుకున్నందుకు ప్రార్థించారు. ఈ క్రమంలో పోలీసులకు కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య పెద్ద ఎత్తున తోపులాట జరగడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. జగ్గారెడ్డిని తరలిస్తున్న పోలీసు వాహనాన్ని కార్యకర్తలు చుట్టుముట్టి అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తీవ్ర ఇబ్బందుల నడుమ, అతి కష్టం మీద వాహనాన్ని అక్కడ నుండి ముందుకు కదిలించి ఆయన్ను తరలించారు.

# నీట్ పేపర్ లీక్ పై నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ .

బాష్ప వాయువు ప్రయోగం మరియు రాహుల్ గాంధీ అక్రమారెస్ట్ కు నిరసనగా విద్యాసంస్థల బంద్.

తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి

జూలై 21 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి టౌన్, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో న్యాయం కోరుతూ నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాటి ఛార్జ్ చేయడం బాష్ప వాయువు ప్రయోగించడం తీవ్రంగా ఖండిస్తున్నాము. అదేవిధంగా, ఈ ఘటనపై ప్రధానమంత్రి నివాసం ముందు శాంతియుతంగా నిరసన చేపట్టిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ నీ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ, సంగారెడ్డి పట్టణంతో పాటు, సంగారెడ్డి నియోజకవర్గం లోని అన్ని విద్యాసంస్థలకు బంధు ప్రకటించడం జరిగింది. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు, విద్యార్థులపై బల ప్రయోగం చేయడం, ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు. అందువల్ల సంగారెడ్డి పట్టణం మరియు నియోజకవర్గంలోని అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ప్రజలు ఈ బందుకు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ నాయకులు తెలియజేశారు.





# టీఎస్ సిపి ఈ యు ఆధ్వర్యంలో జరుగు బైక్ ర్యాలీలో పాల్గొని సంపూర్ణ మత తెలిపిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య.







తెలుగు జ్యోతి దినపత్రిక జులై 21 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ ఇవ్వాలని టి ఎస్ సి పి ఎస్ ఇ యు ఆధ్వర్యంలో జారుకు జన జాతరన కార్యక్రమంలో భాగంగా జులై 21 2026 మంగళవారం నాడు జరుగు బైక్ ర్యాలీలో పెద్ద మొత్తంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయి ఆరు నెలల్లో సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ఇస్తా అన్నారు. ఇప్పటికీ మూడు సంవత్సరాలు అయినా ఇప్పటివరకు స్పష్టంగా హామీ ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. రిటైర్ అయిన సిపిఎస్ ఉద్యోగుల పెన్షన్ ఆసరా పెన్షన్ కంటే తక్కువ రావడం వల్ల 30 ఏళ్లు సేవ చేసినా ఉద్యోగులు పాత పెన్షన్ లేక ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న రూ అన్నారు. కాబట్టి తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి రాష్ట్రంలో ఉన్న 24 0 0 000 వేల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బిట్టు వసంత్ కుమార్, ఉపాధ్యాయులు మనోహర్, విట్టల్, ప్రదీప్, గోపాల్ ,చంద్రయ్య, అశోక్, సర్దార్ పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రేమానందం కు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గోపులారం పంచాయతీ మెంబర్, ఎం వీరమని కిష్టయ్య, డీ .సుజాత విద్యానందం.





తెలుగు జ్యోతి దినపత్రిక 21 జులై సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామంలో ఈ మధ్య గౌరవ డాక్టరేట్ పొందిన డాక్టర్ డి ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో, పూలమాలలతో సత్కరించి , శుభాకాంక్షలు తెలియజేసిన గోపులారం గ్రామ పంచాయతీ సభ్యులు బి సుజాత విద్యానందం, మరియు ఎం వీరమని కిష్టయ్య, వారితోపాటు దళిత బహుజన నాయకులు డీ సుధీర్ కుమార్, తదితరులు పాల్గొని డాక్టర్ ప్రేమానందం కు శాలువాలతో ,పూలమాలతో సత్కరించి స్వీట్లు తినిపించడం జరిగింది. డాక్టర్ డి ప్రేమానందం మాట్లాడుతూ నేను గత 30 సంవత్సరాల నుంచి సామాజిక సేవలు చేస్తున్నాను. నా సేవలు గుర్తించి నాకు డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. నాకు డాక్టరేట్ ప్రధానం చేసిన తర్వాత నాకు బాధ్యత పెరిగింది అన్నారు. ఇక మునుముందు నేను సామాజిక సేవ చేస్తానని తెలియజేశారు.

# రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావం మరింత పెరిగే అవకాశం



ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. మూడు రోజుల క్రితం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తూర్పు కోస్తా తీరానికి సమీపంలో సగటు సముద్ర మట్టానికి 5 నుంచి 7 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. సాధారణంగా వర్షాకాలంలో ఇవి ఏర్పడిన సమయంలో దగ్గరలోని ప్రాంతాల్లో మేఘాలు అధికంగా ఏర్పడతాయి. గత మూడు రోజుల్లో ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర తెలంగాణ జిల్లాల్లో విస్తృతంగా వర్షాలు కురిశాయి. మరి కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లాలో 12 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా వర్షం కురిసింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణలో గత రెండు రోజుల్లో విస్తారంగా వానలు కురిశాయి. దక్షిణ, మధ్య తెలంగాణలోని జిల్లాల్లో తేలికపాటి నుంచి సాధారణ వర్షపాతం 2 నుంచి 4 సెంటీమీటర్ల వరకు నమోదయ్యాయి. మేఘాలు ఇదే తరహాలో కొనసాగుతాయి.

ఇటీవల ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సోమవారం ద్రోణిగా ఏర్పడింది. అది తెలంగాణ మీదుగా ఈశాన్య అరేబియా సముద్రం వైపుగా ప్రయాణిస్తోంది. ఈరోజు కూడా ద్రోణి కొనసాగుతోంది. ఇది రాష్ట్రం నుంచి కాస్త పక్కకు జరిగి మధ్యప్రదేశ్? మీదుగా కొనసాగుతోంది. ఉత్తర తెలంగాణ జిల్లాలపై దీని ప్రభావం కనిపించే అవకాశం ఉంది. మధ్య తెలంగాణ, హైదరాబాద్ ప్రాంతంలో మేఘాలు కమ్ముకుంటాయి. అనేక చోట్ల తేలిక పాటి వర్షాలు, కొన్ని చోట్ల సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. బుధవారం నాటికి ఈ ద్రోణి ప్రభావం తగ్గుముఖం పడుతుంది. ఉత్తర తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. మూడోరోజు నుంచి ద్రోణి ప్రభావం పూర్తిగా తగ్గిపోయి, క్లౌడీనెస్? తగ్గుముఖం పడుతుంది. ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఈ ద్రోణి ఏర్పడక ముందు (జూన్? 1 నుంచి జులై 19) మనకు 33 శాతం లోటు ఉండేది. అయితే ఈ మూడు రోజులు కురిసిన వర్షాలతో ఈ లోటు 8 శాతం తగ్గింది. ప్రస్తుతం మనకు 25 శాతం లోటుంది. అయితే అనేక జిల్లాల్లో ఇంకా 55 శాతం లోటులో ఉన్న జిల్లాలు కూడా ఉన్నాయి. నైరుతి రుతుపవనాల సమయంలో ఇలాంటి ద్రోణులు ఏర్పడినప్పుడే వర్షాలు కురుస్తాయి. క్లౌడీనెస్? ఏర్పడుతుంది. అక్కడక్కడ వర్షాలు కురుస్తాయి. ద్రోణి, అల్పపీడనం, వాయుగుండం ఏర్పడినప్పుడు కనీసం 3 రోజుల వరకు వానలు కురుస్తాయి. అయితే గతంలో ఇవి ఏర్పడిన సమయంలో ఇంకా ఎక్కువ సమయం వర్షాలు కురిశాయి. అయితే ఇప్పుడు మాత్రం కొన్ని జిల్లాలకే ఈ భారీ వర్షాలు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ వాతావరణ కేంద్రాల ప్రకారం ఎల్?నినో ప్రభావంతో రానున్న రెండు మూడు నెలల్లో దీని ప్రభావం పెరిగే అవకాశం ఉంది. ఐఎండీ మిడ్?టైం రివ్యూ మరో పదిరోజుల్లో పూర్తి కానుంది. దీనిలో భాగంగా ఓ నివేదిక వెల్లడించనున్నాం. ఈ నెలాఖరు నాటికి గత రెండు నెలలుగా లోటు వర్షపాతం ఎంత, రానున్న నెలల్లో పరిస్థితి ఏవిధంగా రూపాంతరం చెందుతుంది వంటి వివరాలు నివేదికలో పొందుపరుస్తాం.

# రోడ్డు ప్రమాదంలో మరణిస్తే రూ.2 లక్షలు, గాయాలకు రూ.50,000



తెలంగాణలో రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలు అత్యంత ఆందోళనకరంగా మారాయి. ప్రతి రోజూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాలకు కారణమైన వారిని గుర్తించడంలో మాత్రం జాప్యం జరుగుతోంది. రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు, కేంద్ర ప్రభుత్వం 2022లో హిట్? అండ్? రన్? పరిహార పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద మరణాలకు రూ.2 లక్షలు, గాయాలకు రూ.50,000 పరిహారం అందిస్తారు. ఈ నిధులు నేరుగా బాధితుల కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. అయితే, క్షేత్రస్థాయిలో ఈ పథకం సమర్థవంతంగా అమలు కావడం లేదు. ఫలితంగా రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఈ ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

**ఇలా దరఖాస్తు చేసుకోవాలి**

రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులు తమ జిల్లా కలెక్టరేట్‌లో దరఖాస్తు సమర్పించాలి. అప్లికేషన్?తోపాటు వ్యక్తిగత వివరాలు, ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం, గాయాల తీవ్రత, అలాగే ఎఫ్ఐఆర్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాల కాపీలను జత చేయాలి. మరణం సంభవించినట్లయితే, కుటుంబ సభ్యులు తమ బ్యాంక్ ఖాతా వివరాలు, మరణ ధృవీకరణ పత్రం, పోస్ట్‌మార్టం నివేదికను పోలీసు, రెవెన్యూ అధికారులకు సమర్పించాలి. గాయపడిన వారు కూడా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోలీసు నివేదిక అత్యంత కీలకం**

గుర్తుతెలియని వాహనాల వల్ల జరిగే 'హిట్ అండ్ రన్' ప్రమాదాలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తారు. వాహనాన్ని గుర్తించలేమని పోలీసులు నివేదిక సమర్పిస్తే, బాధితులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులవుతారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌తో పాటు సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రెవెన్యూ డివిజనల్ అధికారికి (=ఋా) సమర్పిస్తారు. ఆర్‌డీవో దరఖాస్తును పరిశీలించి, తుది నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తారు. పోలీసు నివేదిక అందిన 15 రోజుల్లోనే కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేస్తారు. ఈ పథకంపై సరైన అవగాహన లేకపోవడం కారణంగా అనేక మంది ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.

**ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిందే**

రోడ్డు ప్రమాదాలను కేవలం పోలీసుల తనిఖీలతోనే పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదు. ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించాలి. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం, కేవలం ఒకరి కర్తవ్యమే కాదు. వాహనాన్ని పార్కింగ్? చేసే సమయంలో రిఫ్లెక్టర్‌లు, హెచ్చరిక బోర్డులు తప్పనిసరిగా ఉపయోగించాలి. అలసటగా అనిపిస్తే సురక్షిత స్థలంలోనే ఆగాలి. అలాగే వేగ పరిమితులను కచ్చితంగా పాటించాలి.

**సురక్షిత ప్రయాణం కోసం జాగ్రత్తలు :**

రాత్రివేళల్లో హైబీమ్‌ను సరిగ్గా ఉపయోగించడం.
ముందున్న వాహనానికి తగినంత దూరంలో ప్రయాణం చేయాలి.
మద్యం తాగి వాహనాలు నడపరాదు.
రాత్రి వేళల్లో అతివేగంతో వాహనాలు నడపకూడదు.
సెల్?ఫోన్?, తోటి ప్రయాణికులతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు.
సీట్‌బెల్ట్ ధరించడం వంటి నియమాలు తప్పనిసరిగా పాటించాలి. మరమ్మతులకు గురైన వాహనాలను రోడ్లపైనే వదిలేయకుండా వెంటనే పక్కకు తొలగించాలి. ముఖ్యంగా హైవేలపై పార్కింగ్ విషయంలో అత్యంత జాగ్రత్త అవసరం.

# రాష్ట్రంలో 24.59 లక్షల ఖాతాలు ఫ్రీజ్ అయ్యే ఛాన్స్

బ్యాంకింగ్ వ్యవస్థలో మోసాలను అరికట్టడం, నకిలీ ఖాతాలను గుర్తించడం, మనీలాండరింగ్ వంటి అక్రమ కార్యకలాపాలను నివారించడం కోసం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 'నో యువర్ కస్టమర్' (కేవైసీ) విధానాన్ని తప్పనిసరి చేసింది. ప్రతి ఖాతాదారుడి వ్యక్తిగత వివరాలు, చిరునామా, గుర్తింపు పత్రాలు ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో రీ-కేవైసీ పూర్తి చేయని ఖాతాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఆర్బీఐ సూచనలు జారీ చేసింది.

**రీ-కేవైసీ చేయకపోతే ఏమవుతుందంటే?**

బ్యాంకు నుంచి కేవైసీ నవీకరణకు సంబంధించిన సమాచారం వచ్చినప్పటికీ ఖాతాదారులు స్పందించకపోతే వారి ఖాతాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉంటుంది. మొదట కొన్ని లావాదేవీలను పరిమితం చేసి, అవసరమైతే పూర్తిగా ఖాతాను ఫ్రీజ్ చేసే చర్యలు తీసుకోవచ్చు. ఫ్రీజ్ అయిన ఖాతా ద్వారా నగదు ఉపసంహరణలు, డబ్బు బదిలీలు, ఇతర బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయే అవకాశం ఉంది. అందుకే బ్యాంకు నుంచి వచ్చే కేవైసీ సందేశాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలు సమర్పించడం మంచిది.

ఖాతాలో జరిగే లావాదేవీల స్వభావాన్ని బట్టి బ్యాంకులు ఖాతాలను మూడు రకాలుగా వర్గీకరించాలని ఆర్బీఐ సూచించింది. ఒక్కోసారి రూ.50 వేలకుపైగా తరచుగా లావాదేవీలు జరిగే ఖాతాలను 'హై రిస్క్'గా గుర్తిస్తారు. వీరి కేవైసీ వివరాలను ప్రతి రెండేళ్లకోసారి తప్పనిసరిగా నవీకరించాలి. లావాదేవీలు మోస్తరు స్థాయిలో ఉండే ఖాతాలను 'మీడియం రిస్క్'గా పరిగణించి ఎనిమిదేళ్లకోసారి కేవైసీ చేయాలి. చాలా అరుదుగా లావాదేవీలు జరిగే ఖాతాలను 'లో రిస్క్'గా గుర్తించి ప్రతి పదేళ్లకోసారి రీ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా ఖాతాలపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని ఆర్బీఐ భావిస్తోంది. తెలంగాణలో భారీ సంఖ్యలో పెండింగ్ కేవైసీ ఖాతాలు : తెలంగాణలో 2025-26 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మొత్తం 24,59,248 బ్యాంకు ఖాతాలు రీ-కేవైసీ పూర్తి చేయలేదు. వీటిలో 2,88,122 ఖాతాల్లో ఎలాంటి లావాదేవీలు జరగడం లేదని అధికారులు గుర్తించారు. ఒక ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులోనే దాదాపు 9.99 లక్షల ఖాతాలు, మరో పెద్ద బ్యాంకులో 4.13 లక్షల ఖాతాలు రీ-కేవైసీ కోసం పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ గణాంకాలు ఖాతాదారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. కేవైసీ తాజా సమాచారం అడిగినా ఇవ్వని వారి ఖాతాల ఫ్రీజింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని రిజర్వు బ్యాంకు పేర్కొంది. ఎప్పటికప్పుడు రీ-కేవైసీ, అవసరమైతే ఖాతాల ఫ్రీజింగ్ ప్రక్రియను సమీక్షిస్తున్నట్లు తెలిపింది.

**ఖాతాదారులు చేయాల్సిందేమిటంటే?**

ఖాతాదారులు తమ ఆధార్, పాన్, చిరునామా రుజువు, ఫొటో వంటి అవసరమైన పత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించాలి. బ్యాంకు నుంచి కేవైసీకి సంబంధించిన ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ లేదా ఫోన్ కాల్ వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా సమీప శాఖను సంప్రదించడం మంచిది. ప్రస్తుతం అనేక బ్యాంకులు మొబైల్ యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, వీడియో కేవైసీ వంటి సౌకర్యాల ద్వారా కూడా రీ-కేవైసీని పూర్తి చేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్ విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేవైసీ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ మాత్రమే కాదు, ఖాతాదారుల భద్రతకు కూడా కీలకమైన అంశం. సరైన సమయంలో రీ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా ఖాతా ఫ్రీజ్ వంటి ఇబ్బందులను నివారించవచ్చు. బ్యాంకు నుంచి వచ్చే సూచనలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించడం ద్వారా లావాదేవీలు అంతరాయం లేకుండా కొనసాగించడంతో పాటు ఆర్థిక భద్రతను కూడా కాపాడుకోవచ్చు.

## ప్రతి నెలా తనిఖీ చేస్తా

-మొదటిపేజీ తరువాయి

పురోగతిపై ఆరా తీశారు. పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ఎడ్యుకేషన్ హబ్‌లోని ప్రతి ప్రాజెక్టు పనుల పురోగతిపై నెలవారీగా నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పనులను ప్రతీనెలా తనిఖీ చేస్తానని, నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని సీఎం స్పష్టం చేశారు. విధుల్లో అలసత్వం వహించిన వారిని సస్పెండ్ చేసేందుకు సైతం వెనకాడబోనని తేల్చి చెప్పారు. ఈ ప్రాజెక్టుల కింద భూముల కోల్పోయిన రైతులకు వచ్చే వారంలోగా ప్లాట్లు ఇవ్వాలని సీఎం ఆదేశించారు.

**భూ సేకరణ పూర్తి చేయాలి**

మక్తల్-నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సెప్టెంబర్ లోగా ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## రాజకీయ నాటకాలు వద్దు

కాంగ్రెస్ పార్టీ తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటు సమావేశాల వేళ సభలో చర్చల్లో పాల్గొనకుండా, ప్రధానమంత్రి నివాసం వెలుపల నిరసనల పేరుతో రాజకీయ నాటకాలకు తెరలేపడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల బాధ్యత పార్లమెంటులో ప్రశ్నలు అడగటం, చర్చలు జరపడమే తప్ప, సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించడం కాదని ఆయన హితవు పలికారు. సభలో చర్చకు ఆస్కారం లేకుండా పదేపదే అంతరాయం కలిగిస్తూ, వాయిదాలకు కారణమవుతున్న కాంగ్రెస్, బయటకు వచ్చి ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ నాటకాలాడుతోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇది బాధ్యతాయుతమైన ప్రతిపక్షం చేయాల్సిన పని కాదని, ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచే కుట్ర అని ఆయన ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజాస్వామ్యం విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని విమర్శించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అసోం, పుదుచ్చేరి వంటి అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌ను తిరస్కరించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీ ప్రజాసేవ కంటే రాజకీయ అవకాశవాదానికే పెద్దపీట వేస్తుందని, ప్రజలు ఇప్పటికే వారి నిజస్వరూపాన్ని గుర్తించారని ఆయన పేర్కొన్నారు. నిరసనలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రతీకాత్మకంగా చేతులకు సంకెళ్లు వేసుకోవడంపై ఆయన ఎద్దేవా చేస్తూ, ఆ పార్టీ రాజకీయ ఆకాంక్షలకు భారత ప్రజలు ఎప్పుడో సంకెళ్లు వేశారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌కు నిజంగా వాదనలు వినిపించాలనే చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దేశానికి బాధ్యతాయుతమైన ప్రతిపక్షం అవసరమే కానీ, నిరంతరం గందరగోళం సృష్టించే ప్రతిపక్షం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## వచ్చే నెల నుంచి మళ్లీ 'ఉపాధి' పనులు

-మొదటిపేజీ తరువాయి

జీ రాంజీలో 2 నెలల విరామం సాధ్యం కాదని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని భావిస్తోంది.

**రాష్ట్రవ్యాప్తంగా జలసిరి కార్యక్రమం**

ఇదిలా ఉండగా ఎల్?నినోను ఎదుర్కొనేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం సిద్ధం అవుతోంది. దీంట్లో భాగంగా జల సంరక్షణ పనులు పెద్దఎత్తున చేపట్టాలని అనుకుంటుంది. దీంతో జీరాంజీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జలసిరి కార్యక్రమాన్ని చేపడుతోంది. ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్ జలసిరి నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు.

**నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు**

ఎల్‌నినో కారణంగా సంభవిస్తున్న పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. జీరాంజీ పథకం కింద నీటిసంరక్షణ, భూగర్భజలాల పెంపు, కరవు నివారణ, గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించనున్నారు. దీనికి సంబంధించిన కార్యచరణను ప్రభుత్వం సిద్ధం చేసింది. దీంట్లో భాగంగా మొత్తం 9.60 లక్షల ఇంకుడు గుంతలు, 5,000 బోర్?వెల్? రీఛార్జి నిర్మాణాలు, 5,000 ఊట కుంటల నిర్మాణాలు జరపనున్నారు. 25,000 సేద్యపు కుంటలను ఇప్పటికే మహిళా రైతుల కోసం మంజూరు చేశారు. దరఖాస్తులు వస్తే వాటిని కూడా మంజూరు చేయనున్నారు.

**అక్టోబర్ వరకు 4.5 కోట్ల పని దినాలు**

జీరాంజీ పథకం జులై 1న ప్రారంభమైంది. కాగా తొలి దశలో భాగంగా అక్టోబరు వరకు 4.5 కోట్ల పనిదినాలను సృష్టించేందుకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ప్రస్తుతం ఈ పథకం కింద రోజుకు సుమారు 2.5 లక్షల మంది కూలీలకు ఉపాధి లభిస్తోంది. అయితే రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జలసిరి కార్యక్రమాన్ని చేపట్టింది. దీంతో నీటి సంరక్షణ పనులను పెద్దఎత్తున చేపట్టనున్నారు. రోజూ 5 లక్షల పనిదినాల ద్వారా ఉపాధి కల్పించేందుకు నిర్దేశించారు.

## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం ఆధార్ తప్పనిసరి కాదు




తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫామ్‌లు నింపడానికి ఆధార్ కార్డు తప్పనిసరి కాదని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించేందుకు ఆయన ఈ ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. అయితే, దరఖాస్తు ఫారాలు నింపే సమయంలో ఆధార్ వివరాలు సమర్పించడం తప్పనిసరి అని కొందరు భావిస్తుండటంతో సీఈవో ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. ఆధార్ కార్డు లేని కారణంగా ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు హక్కును కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

ఆధార్ కార్డు అందుబాటులో లేని అర్హులైన పౌరులు, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర గుర్తింపు పత్రాలను సమర్పించి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు లేదా కొత్తగా నమోదు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. అర్హులైన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఓటరు జాబితాలో తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని కోరారు.

ఎస్ఐఆర్ 2026 కార్యక్రమంలో భాగంగా, సుదర్శన్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎన్నికల అధికారులతో (డీఈఓలు) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వారాంతం నాటికి జిల్లాల్లో ఓటర్ల గణన ప్రక్రియ కనీసం 90 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించిన ఓటర్లను బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తిరిగి భౌతిక పత్రాలు కోరకూడదని, అలాగే ఆధార్ కార్డుల కోసం ఒత్తిడి చేయవద్దని స్పష్టం చేశారు. దరఖాస్తుల సమర్పణలో ఓటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# విద్యార్థుల వెంటే ప్రభుత్వం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటిసారిగా స్పందించారు. ఇది జాతీయ సమస్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. దిల్లీలోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో 'మంగళ్ మిలన్' పేరుతో జరిగిన ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. సమావేశం అనంతరం ఎన్‌డీఏ నేతలకు, ఎంపీలకు ప్రధాని మోదీ చేసిన కీలక సూచనలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష పేపర్ లీక్, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏలు), దేశ ఆర్థిక పురోగతి తదితర అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు.

**'నీట్ పేపర్ లీక్ జాతీయ సమస్య'**

నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంపై ప్రధాని మోదీ స్పష్టమైన సందేశం ఇచ్చారని కిరణ్ రిజిజు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల వెంటే నిలుస్తుందని, ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశమని ప్రధాని పేర్కొన్నట్లు వెల్లడించారు. ఈ సమస్యను రాజకీయ కోణంలో చూడకుండా, జాతీయ సమస్యగా భావించి పరిష్కరించాలని ప్రధాని సూచించారని చెప్పారు. పేపర్ లీక్‌లకు బాధ్యులైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ ఆదేశించినట్లు రిజిజు తెలిపారు. అవసరమైతే న్యాయ నిపుణులతో సంప్రదించి చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టాలని సూచించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ పరిధిలో జరిగే పేపర్ లీక్ ఘటనలపై రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రధాని స్పష్టం చేసినట్లు వెల్లడించారు.

**'మనందరి బాధ్యత అదే**

పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలు జరిగేలా విపక్షాలు సహకరించాలని ప్రధాని మోదీ తెలిపినట్లు కిరణ్ రిజిజు పేర్కొన్నారు. రాజకీయంగా విభేదాలు ఉండొచ్చని, కానీ దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన బాధ్యత ఎంపీలందరిపై ఉందని ప్రధాని సూచించినట్లు తెలిపారు. పిల్లలను రెచ్చగొట్టొద్దని, తప్పుడు మార్గంలోకి వెళ్లడం సులభమని అన్నారు. కానీ తిరిగి సరైన మార్గంలోకి రావడం చాలా కష్టమని, వారు సరైన మార్గంలో వెళ్లేలా చూసుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నట్లు చెప్పారు. నీట్ పరీక్షలో అక్రమాలపై నివేదికలు అందిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకుందని, కిరణ్ రిజిజు తెలిపారు. ఈ వ్యవహారంలో 13 మందిని అరెస్టు చేసి జైలుకు పంపినట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా రీ-ఎగ్జామ్‌ను విజయవంతంగా నిర్వహించి వెంటనే ఫలితాలను సైతం వెల్లడించామన్నారు.

**'రైతుల ప్రయోజనాలే ముఖ్యం'**

ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఎంతో ఫలవంతంగా జరిగిందని కిరణ్ రిజిజు తెలిపారు. ఇటీవల దేశం సాధించిన విజయాలు, వివిధ దేశాలతో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై ప్రధాని, ఎంపీలకు వివరించారని చెప్పారు. వివిధ దేశాలతో కుదుర్చుకున్న ఎఫ్‌టీఏలపై మాట్లాడిన ప్రధాని, రైతుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు రిజిజు వెల్లడించారు. ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకున్నా రైతుల సంక్షేమమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలే తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యులను కూడా సమావేశంలో స్వాగతించినట్లు పేర్కొన్నారు. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు అవకతవకలు, పరీక్ష రద్దు అనంతరం విద్యార్థుల ఆత్మహత్యల అంశాలపై ప్రధాని మోదీ మౌనంగా ఎందుకు ఉంటున్నారంటూ విపక్షాలు విమర్శిస్తూ వచ్చాయి. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని చర్యలు తీసుకోవాలని సీజేపీ నిరసనలు చేపట్టింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తోంది.

# 'మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి



నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై దిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నాకు దిగారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్యనేతలు ప్రధాని నివాసం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అంతకుముందు దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ నేతలతో జితేంద్ర సింగ్ చర్చ**

మోదీ ఇంటి ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నేతలు చేతులకు తాళ్లు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వాదనను పార్లమెంటులో ఆలకించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రహదారులపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలతో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు.

**విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారు!**

అంతకుముందు దేశంలో యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**అరెస్ట్ అయినవారి జాబితా కావాలి!**

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో, పోలీసులు అరెస్టు చేసి, ఎఫ్?ఐఆర్? నమోదు చేసిన నిరసనకారుల జాబితాను విడుదల చేయాలని ఆప్? అధినేత కేజ్రీవాల్ దిల్లీ పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం దిల్లీ డీసీపీకి ఆయన ఓ లేఖ రాశారు. చాలా మందిపై ఎలాంటి ఎఫ్?ఐఆర్ నమోదు చేయకుండానే అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని అన్నారు. అందువల్ల బాధితులకు న్యాయ సహాయం చేసేందుకు వీలుగా ఎఫ్ఐఆర్ జాబితాను, అరెస్టు చేసిన నిరసనకారుల వివరాలను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి

ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ (ఆర్వీ) అధినేత చిరాగ్ పాశ్వాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల ఆవేదనను గౌరవించాలని, వారి గొంతును బలప్రయోగంతో అణచివేయడాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని, ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని అన్నారు. విద్యార్థుల నిరసనలపై సానుకూలంగా స్పందించిన తొలి మంత్రి పాశ్వాన్ కావడం గమనార్హం. విద్యార్థి ప్రతినిధులు చర్చలకు ముందుకొచ్చినప్పుడు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా వారితో సమావేశమై సమస్యలపై చర్చించారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. అయితే నిరసనలు హద్దులు దాటి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అధికారులు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అయినప్పటికీ అలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నీట్ సహా పోటీ పరీక్షల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు, సీజేపీ కార్యకర్తలు జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీ నిర్వహించగా, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ ఘటన అనంతరం చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ విద్యార్థుల భావోద్వేగాలను గౌరవించాలని కేంద్రానికి సూచించారు.

# బ్రిటన్‌లో నూతన శకం




బ్రిటన్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశపు మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) మంత్రిగా భారత మూలాలున్న కనిష్క నారాయణ్‌ను నియమిస్తున్నట్లు నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ ప్రకటించారు. శరవేగంగా విస్తరిస్తున్న ఏఐ సాంకేతికతలో ప్రపంచస్థాయి అగ్రగామిగా నిలవాలన్న యూకే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకం అద్దం పడుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏఐతో ముడిపడిన అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏఐ నియంత్రణ, నైతిక వినియోగం, ఆర్థిక వ్యవస్థతో దాని అనుసంధానం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల రంగంలో అపార అనుభవం ఉన్న కనిష్క నారాయణ్ నియామకాన్ని ఒక వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూనే, దానితో ముడిపడిన ముప్పులను నివారించడం ఆయన ప్రధాన బాధ్యత కానుంది. కనిష్క వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ప్రధాని ఆండీ బర్న్‌హామ్ భారత మూలాలున్న ఇద్దరికి తన కేబినెట్లో చోటు కల్పించారు. వారిలో కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీ ఉన్నారు. కనిష్క గతంలో కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారు. అప్పట్లో ఆన్ లైన్ భద్రత, కృత్రిమ మేధ విభాగాలను పర్యవేక్షించిన ఆయన, ఇప్పుడు పూర్తిస్థాయిలో ఏఐ మంత్రిగా నియమితులయ్యారు. బీహార్‌లో జన్మించిన కనిష్క నారాయణ్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన ఆయన, 2025లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక లీసా నాండీ, కీర్ స్టార్మర్ ప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. మాంచెస్టర్‌లో జన్మించిన ఆమె తండ్రి దీపక్ నాండీ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వారు కాగా, తల్లి బ్రిటన్ జాతీయురాలు. లీసా 2010 నుంచి విగాన్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## ఢిల్లీలో ఉద్రిక్తత



నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.

చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం



సింధు జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలో ఇక కొనసాగే అవకాశం లేదని భారత్ తేల్చిచెప్పింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఇచ్చే మద్దతును నమ్మదగిన విధంగా, శాశ్వతంగా నిలిపివేసే వరకు ఈ ఒప్పందాన్ని నిలిపివేసి ఉంచుతామని స్పష్టం చేసింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం గురించి మళ్లీ ఆలోచించాలన్నా, లేదా పునఃసమీక్షించాలన్నా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఆపడమే ప్రాథమిక షరతు అని, ఆ తర్వాతే చర్చలు సాధ్యమవుతాయని పేర్కొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, తాము బాధితులమంటూ ప్రపంచవ్యాప్తంగా సానుభూతి పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. ఇటీవలే కెనడా విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించినప్పుడు, ఈ అంశాన్ని లేవనెత్తాలని పాక్ పట్టుబట్టింది. అయితే ఏ దేశమూ పాక్ వాదనలను నమ్మడం లేదు. సింధు నదీ జలాల ఒప్పందం ప్రకారం, ఏదైనా వివాదం వస్తే దశల వారీగా పరిష్కరించుకోవాలి. మొదట రెండు ప్రభుత్వాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగాలి. ఆ తర్వాత తటస్థ పరిశీలకులను (న్యూట్రల్ అబ్జర్వర్స్)ను సంప్రదించాలి. చివరి దశలో అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. కానీ పాకిస్థాన్ ఈ నిబంధనలను ఉల్లంఘించి, నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అందుకే ఈ న్యాయస్థానం తీర్పు, నిర్ణయాలు ఏవీ తమ నిర్ణయాన్ని మార్చలేవని భారత్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ పాక్ నవ్వులపాలు అవుతోంది. వాస్తవానికి పాక్? తన భూభాగంలోని జలవనరులపై డ్యామ్‌లు నిర్మించుకోవడానికి లేదా నీటిని నిల్వ చేసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవు. కానీ పాక్ ఆ పనులేవీ చేకుండా, సమస్యలన్నింటికీ భారతదేశమే కారణమని ప్రపంచానికి చెప్పాలని విఫలయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా, భారత్? పరిధిలోకి వచ్చే తూర్పు నదులపై చేపడుతున్న పనులపై కూడా అనవసర ఫిర్యాదులు చేస్తోంది.

**అప్పుడు పాకిస్థానే వద్దని కోరింది!**

ఇండస్ వాటర్ ట్రీటీని పునఃసమీక్షించాలని 2023లో భారత్ కోరినప్పటికీ పాకిస్థాన్? దానిని నిరాకరించింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం 1950ల నాటి ఇంజినీరింగ్ సాంకేతికతపై ఆధారపడి ఉంది. గత ఆరు దశాబ్దాల్లో భారత్ జనాభా, అభివృద్ధి అవసరాలు, స్వచ్ఛమైన ఇంధనాల (క్లీన్ ఎనర్జీ) అవసరాలు, తాగునీరు, సాగు నీటి డిమాండ్, వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతికి సమార్థ్యాలు పూర్తిగా మారిపోయాయి. ఈ వాస్తవాలను పాకిస్థాన్? ముందు ఉంచినప్పటికీ, వారు అప్పట్లో చర్చించడానికి నిరాకరించారు. పైగా అంతర్జాతీయ వేదికలపై సాంకేతికపరమైన సాకులు చూపుతూ భారత్ చేపట్టిన జల విద్యుత్? ప్రాజెక్టులను ఆలస్యం చేయడానికి పాక్? ప్రయత్నించింది.

**ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి గల కారణమేంటి?**

కశ్మీర్?లోని పహల్గాంలో హిందూ పర్యటకులే లక్ష్యంగా పాక్? ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది పౌరులను ఘోరంగా చంపేశారు. దీనితో 2025 ఏప్రిల్? 23న జరిగిన క్యాబినెట్? కమిటీ ఆన్? సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది. పరస్పర నమ్మకం, సద్భావన, శాంతియుత సహజీవనం ఉన్నప్పుడు ఈ ఒప్పందం సాధ్యమని, కానీ పాక్ ఉగ్రచర్యల వల్ల ఆ వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొంది. వాస్తవానికి ఈ ఒప్పందాన్ని భారత్? నిలిపివేసినప్పటికీ, మానవతా దృక్పథంతో వరదలు వచ్చినప్పుడు పాకిస్థాన్?కు? ముందస్తు సమాచారం అందిస్తోంది. గత వర్షాకాలంలో భారత్? ఏకంగా 23 సార్లు పాకిస్థాన్?కు వరద హెచ్చరికలు జారీ చేసింది.

**భారత్ చేపడుతున్న ప్రాజెక్టులు**

ప్రస్తుతం భారత్ తన పరిధిలోని సింధు జలాలను శాస్త్రీయంగా, గరిష్ఠంగా ఉపయోగించుకోవడంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా చీనాబ్ బేసిన్‌లో జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వీటిలో ప్రధానమైనవి: సవాల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు (1856 మెగావాట్లు), పకాల్ దుల్ ప్రాజెక్టు (1000 మెగావాట్లు), రాట్లే ప్రాజెక్టు (850 మెగావాట్లు) , కిరు ప్రాజెక్టు (624 మెగావాట్లు), క్వార్ ప్రాజెక్టు (540 మెగావాట్లు) ఉన్నాయి. వీటితోపాటు సలాల్?, బాగ్లిహార్ ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, డ్యామ్ భద్రతను, సామర్థ్యాన్ని పెంచనున్నారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక



# వరుణ్ తేజ్‌తో మారుతి నెక్స్ట్ ప్రాజెక్ట్

ప్రభాస్ ది రాజాసాబ్ తర్వాత దర్శకుడు మారుతి ఇప్పటి వరకు తన ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. ఈ సినిమా ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో కాస్తా గ్యాప్ ఇచ్చారు. గతేడాది డిసెంబర్‌లో వచ్చిన ది రాజాసాబ్ రెబల్ స్టార్ అభిమానులను నిరాశపర్చిన సంగతి తెలిసిందే. దీంతో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏంటనేది టాలీవుడ్‌లో చర్చ మొదలైంది. ప్రస్తుతం మారుతి తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టినట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం నడుస్తోంది. తన తర్వాత మూవీ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌తో ప్లాన్ చేస్తున్నారని లేటేస్ట్ టాక్. వరుణ్ హీరోగా ఓ కొత్త కథను తెరకెక్కించే ఆలోచనలో ఉన్నట్లు సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ విషయంపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. ది రాజాసాబ్ తర్వాత మారుతి తెరకెక్కిస్తోన్న మూవీ కావడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కాగా.. వరుణ్ తేజ్ ప్రస్తుతం కొరియన్ కనకరాజుతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ మూవీ విడుదలకు సిద్ధమైంది. ఆ తర్వాత నిహారిక నిర్మిస్తున్న బరి అనే చిత్రంలో నటించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల అనంతరం మారుతి–వరుణ్ తేజ్ కాంబోలో మూవీ పట్టాలెక్కే ఛాన్స్ ఉందని టాలీవుడ్ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందేమో వేచి చూడాల్సిందే.

# చరణ్ కోసం సెంటిమెంట్ బ్రేక్ చేయనున్న సుకుమార్..

**హీరోయిన్‌గా ఆమె పేరు జోరుగా వినిపిస్తోందిగా..!**

క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్‌లో మరో భారీ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా స్క్రిప్ట్ పూర్తిగా సిద్ధమైనట్లు తెలుస్తుండగా, ఇప్పుడు హీరోయిన్ ఎంపిక టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే సుకుమార్ కెరీర్‌ను పరిశీలిస్తే ఒక ఆసక్తికరమైన విషయం కనిపిస్తుంది. 'ఆర్య' నుంచి 'పుష్ప 2' వరకు ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమాలో కొత్త హీరోయిన్‌కే అవకాశం ఇచ్చారు. ఒకసారి నటించిన కథానాయికను వెంటనే మరో సినిమాలో రిపీట్ చేయలేదు. ఇదే ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. అయితే ఈసారి రామ్ చరణ్ సినిమా కోసం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టే ఆలోచనలో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం పలువురు నటీమణుల పేర్లు పరిశీలించినప్పటికీ, రష్మిక మందన్న పేరు ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దర్శకుడు సుకుమార్‌తో 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల్లో రష్మిక సక్సెస్‌ఫుల్‌గా పనిచేయడంతో, మరోసారి ఆమెనే ఎంపిక చేయాలనే అభిప్రాయం టీమ్‌లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. రామ్ చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకు ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు. ఈ ఫ్రెష్ పెయిర్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం భావిస్తోందట. అంతేకాకుండా ప్రస్తుతం రష్మిక పాన్ ఇండియా స్థాయిలో వరుస విజయాలతో దూసుకుపోతుండటం కూడా నిర్మాతలకు అదనపు బలంగా మారింది. ఆమె క్రేజ్ సినిమాకు అన్ని భాషల్లో మంచి బిజినెస్‌కు దోహదపడుతుందనే అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రష్మికనే హీరోయిన్‌గా ఖరారు చేస్తే, సుకుమార్ తన కెరీర్‌లో తొలిసారి ఒకే హీరోయిన్‌ను వరుసగా రెండు చిత్రాల్లో తీసుకున్న దర్శకుడిగా నిలుస్తారు. అయితే ప్రస్తుతం ఇవన్నీ ప్రచారంలో ఉన్న వార్తలే. చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే హీరోయిన్ ఎంపికపై పూర్తి స్పష్టత రానుంది. ఇక రష్మిక కెరీర్ విషయానికి వస్తే ఈ అమ్మడు నేషనల్ క్రష్‌గా దూసుకుపోతూ అన్ని భాషలలో వరుస సినిమాలు చేస్తూ కెరీర్‌లో బిజీగా ఉంది.





# షూటింగ్ లొకేషన్‌లో కాలు జారి కిందపడ్డ బాలయ్య..

## వెంటనే ఆసుపత్రికి తరలించిన చిత్ర యూనిట్

నందమూరి బాలకృష్ణ ఈ వయస్సులోను కుర్ర హీరోలతో పోటీ పడి సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో సినిమా చేస్తుండగా, ఈ చిత్ర షూటింగ్ తాజాగా కాకినాడ పోర్ట్ ప్రాంగణంలో జరుగుతుంది. అయితే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం కాకినాడ పోర్ట్ పరిసరాలలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా, ఆయన అనుకోకుండా కాలు జారి కిందపడిపోయారు.దాంతో ఆయన మోకాలిక స్వల్ప గాయం అయింది. వెంటనే చిత్ర బృందం షూటింగ్ ఆపేసి బాలయ్యని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్య బృందం ఇతర పరీక్షలు కూడా నిర్వహించారు. స్వల్ప గాయమే అయిందని, కంగారు పడాల్సిన పనిలేదని వైద్యులు స్పష్టం చేశారు. అయితే కొన్ని రోజుల పాటు బాలయ్య విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్టు సమాచారం. ఇక సినిమాల విషయానికి వస్తే.. గోపిచంద్ మలినేనితో పాటు కొరటాల దర్శకత్వంలోను బాలయ్య ఓ చిత్రం చేస్తున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యువసుధ ఆర్ట్స్, ఎస్ఎల్‌వీ సినిమాస్ సంస్థలు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలకృష్ణ ఈ సినిమాలో గత చిత్రాలకు భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని, మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో కూడిన మాస్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం తెరకెక్కుతుందని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వచ్చే ఏడాది సమ్మర్‌లో సినిమాను విడుదల చేయాలనే లక్ష్యంతో మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. బాలకృష్ణ–కొరటాల శివ కాంబినేషన్‌పై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంది. గతంలో బాలయ్య కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'సింహా' చిత్రానికి కొరటాల శివ రచనా సహకారం అందించిన సంగతి తెలిసిందే. ఆ సినిమా డైలాగ్‌లు, మాస్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు దర్శకుడిగా కొరటాల, బాలయ్యతో సినిమా చేస్తుండటంతో అదే స్థాయి మాస్ ట్రీట్ మరోసారి దక్కుతుందనే అంచనాలు అభిమానుల్లో ఉన్నాయి.బాలకృష్ణ కెరీర్‌లో 'సమరసింహా రెడ్డి', 'నరసింహ నాయుడు', 'సింహా', 'వీరసింహారెడ్డి' వంటి ఫ్యాక్షన్ నేపథ్యంలో వచ్చిన చిత్రాలు ఘన విజయాలు సాధించాయి. అందుకే బీదీఖ112 కూడా అదే తరహా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# 'గాడ్ ఆఫ్ వార్'లో కియారా అద్వానీ?

యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టుల్లో 'గాడ్ ఆఫ్ వార్' ఒకటి. స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కించనున్న ఈ భారీ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచగా.. ఇప్పుడు హీరోయిన్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ పేరును పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ చిత్రం పురాణ గాథల స్ఫూర్తితో రూపొందనున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా అని వార్తలు వస్తుండగా.. ఎన్టీఆర్ ఇందులో శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నట్లు టాక్. కథలో కీలకమైన మహిళా పాత్రకు కియారా సరిపోతారని మేకర్స్ భావిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎన్టీఆర్, కియారా అద్వానీ ఇప్పటికే 'వార్ 2' చిత్రంలో కలిసి నటించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమాలో వారి మధ్య పూర్తి స్థాయి జోడీ కనిపించలేదు. దీంతో 'గాడ్ ఆఫ్ వార్'లో నిజంగానే కియారా హీరోయిన్‌గా ఎంపికైతే.. తొలిసారి ఎన్టీఆర్ సరసన పూర్తి స్థాయి కథానాయికగా కనిపించే అవకాశం ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. కియారా నటించిన 'భరత్ అనే నేను' ఘన విజయం సాధించగా, రామ్ చరణ్‌తో చేసిన 'వినయ విధేయ రామ', 'గేమ్ ఛేంజర్' ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయాయి. దీంతో కొందరు అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో సెంటిమెంట్‌గా చర్చిస్తున్నారు. అయితే ఇవి కేవలం అభిమానుల అభిప్రాయాలే తప్ప, సినిమా ఫలితాలతో నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223